# ఉమామహేశ్వరుడిని అభిషేకించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :**

శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి . ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు.



**సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికి సూచించారు.

**పారిశ్రామిక సహకార సంఘాన్ని బలోపేతం**

పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసుకుందామని మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్టూర్ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో రగ్గులను తయారుచేస్తున్న చేనేత కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దానికోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ మంజూరి కోసం ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్మికుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లే జోన్, మదర్ ఫీడింగ్ రూము ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 21,మేడ్చల్:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్లే జోన్, మదర్ ఫీడింగ్ రూమ్ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ ఫీడ్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏందంటే కంప్లైంట్స్ గాని పోలీస్ స్టాఫ్ గాని ఎవరైనా తమ బిడ్డలకు పాలిచ్చే పరిస్థితి ఉన్నప్పుడు ఓపెన్ గా పాలు ఇవ్వడం కొంచెం ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి వారి కోసం ప్రత్యేకంగా ఒక రూమ్ లో ఏర్పాటు చేసి అక్కడ వారికి సౌకర్యాలు ఏర్పరచడం జరిగింది. దాని ద్వారా తల్లిని తల్లితనాన్ని గౌరవించడం అలాగే తల్లికి ప్రత్యేక స్థానం కల్పించడం. అలాగే ఈ ప్లేయర్ జోన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏందంటే భార్యాభర్తల గొడవలు జరిగినప్పుడు అలాగే వేరే వివాదాలు జరిగినప్పుడు వారితోపాటు వారి పిల్లల్ని కూడా తీసుకొని వస్తారు పోలీస్ స్టేషన్ కి వారు కంప్లైంట్ ఇస్తున్న సందర్భంలో విచారణ జరుగుతున్న సందర్భంలో వారి అల్లరి జరగడం కావచ్చు లేకపోతే వాళ్ళ పేరెంట్స్ ను కౌన్సిలింగ్ చేస్తున్నప్పుడు ఆ పిల్లలు అక్కడే ఉన్నట్లయితే వారి ముందు వాళ్ళ పేరెంట్స్ ని మందలిచ్చినప్పుడు ఆ చిన్న లేత మనసులు నచ్చుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ సమయంలో వారిని ప్రత్యేకంగా ప్లే జోన్ లో పెట్టడం వల్ల వాళ్ళు ఆ ప్లేస్లో ఎంగేజ్ అయినప్పుడు వారి యొక్క తల్లిదండ్రులు విచారించడానికి వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడడానికి ఆస్కారం ఉంటుంది అలాగే కౌన్సిలింగ్ కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఇవి రెండూ ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో వీటి వల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో డిసిపి బాల్నగర్ జోన్ కే సురేష్ కుమార్ సార్ అలాగే ఏసిపి బాలానగర్ హనుమంతరావు సార్ అలాగే జీడిమెట్ల పోలీసు సిబ్బందులు పాల్గొన్నారు



# హోటల్ తాజ్ బంజారా సీజ్

- రెండేళ్లుగా ఆస్తిపన్ను కట్టకపోవడంతో

**టి మీడియా, ఫిబ్రవరి21, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. రెండేళ్లుగా ఆస్తిపన్ను కట్టకపోవడంతో, పన్ను చెల్లించాలని అనేక సార్లు నోటీసులు పంపించినా పట్టించుకోకపోవడంతో రంగలోకి దిగిన జీహెచ్ఎంసీ అధికారులు హోటల్‌కు తాళం వేశారు. రెడ్ నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో హోటల్‌ను సీజ్ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు వివరణ ఇచ్చారు. హోటల్? వారు రూ. 1.43 కోట్ల ఆస్తిపన్ను చెల్లించాలని నోటీసుల్లో తెలిపారు. వసూల్లపై జీహెచ్ఎంసీ కమిషనర్ సీరియస్ కాగా ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ కఠినంగా వ్యవహారిస్తోంది. మొండి బకాయిలు చెల్లించని ఆస్తులను బల్దియా అధికారులు సీజ్? చేస్తున్నారు. జీహెచ్?ఎంసీకి రావాల్సిన మొండి బకాయిలు రూ. 9,800 కోట్లు కాగా, ఆస్తి పన్ను చెల్లింపులో ఐదు లక్షల నిర్మాణాలు అలసత్వం వహిస్తున్నాయి. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ. 2,200 కోట్ల పన్ను వసూలు జీహెచ్?ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది. గ్రేటర్‌లో మొత్తం 23 లక్షల నిర్మాణాల్లో పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 12 లక్షలు మంది. గతేడాది ఆర్థిక సంవత్సరంలో లక్షా 8 వేల ఆస్తుల సంబంధించి రూ. 320 కోట్లను జీహెచ్ఎంసీ వసూలు చేసింది. ఆస్తి పన్ను వసూలుపై అధికారులకు బల్దియా కమిషనర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. మార్చి 29లోగా మొండి బకాయిలు వసూళ్లు చేయాల్సిందేనని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి టార్గెట్ విధించారు.






## టాక్స్ కలెక్షన్ పరిశీలించిన కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 21,మేడ్చల్:**

శుక్రవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్ ఆస్తి పన్ను వసూలు లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నందు టాక్స్ కలెక్షన్ పనితీరును పరిశీలించినారు, మొండి బకాయిలు ఉన్న వారిని విచారించి ఆస్తిపన్ను కట్టవలసినదిగా సూచించినారు, అదేవిధంగా అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్, లేకుండా చూడాలని, షాపులు, హోటల్స్ రెస్టారెంట్లు, బిజినెస్ చేసేవారు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు జవాన్లు పాల్గొన్నారు.

## డాక్టర్‌పై హత్యాయత్నం

- ఇనుపరాడ్లతో దాడి..



**టి మీడియా, ఫిబ్రవరి21, వరంగల్ :**

నడిరోడ్డుపైనే ఓ వ్యక్తిపై కొంతమంది దుండగులు ఇనుపరాడ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. దాడిలో గాయపడిన వ్యక్తిని డాక్టర్ గాదె సిద్ధార్థ్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు. కారులో వెళ్తున్న సిద్ధార్థ్ రెడ్డిని అడ్డగించి, ఆయనను కారు నుంచి బయటికి లాగి ఇనుపరాడ్లతో విచక్షణారహితంగా దాడిచేశారు. వరంగల్ %-% బట్టుపల్లి మధ్య ప్రధాన రహదారిపై కాపు కాసిన దుండగులు ఆయన కారు వస్తుందని గమనించి, కారు ఆపి ఈ దాడికి తెగబడ్డారు. ఆయనను విపరీతంగా కొట్టి.. అక్కడ నుంచి పారిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న బాధితుడ్ని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. అయితే దాడికి పాల్పడిన వారు ఎవరు? ఎందుకు సిద్ధార్థ్ రెడ్డిని చంపాలని అనుకున్నారనే విషయాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు విచారణ చేసిన తర్వాత ఈ ఘటనపై మరింత సమాచారం. తెలిసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిద్ధార్థ్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీలైనంత త్వరగా నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



## మురికి కాల్వను శుభ్రం చేయించిన కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాస్

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐదో వార్డు. బాల్ నగర్, ఇందిర కాలనీ లో ఉన్న ఎర్రకుంట నుండి మురికి నీరు వేళ్లడం లేదని కాలనీ వాసులు తేలపడంతో ఎర్ర కుంట పరిసరాలను నేరుగా వెళ్లి పరిశీలించి కాలనీ వాసుల కోరిక మేరకు మునిసిపల్ కమీషనర్/శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రెడ్డికి తేలియజేసిన వెంటనే మునిసిపల్ జావాన్ కృష్ణ, సిబ్బంది జెసిబి ద్వార ఇందిరా కాలనీలో గోర్ల గోవిందమ్మ ఇంటి ముందు నుండి ఎర్ర కుంట వరకు, ఎర్ర కుంట నుండి బాలానగర్ ప్రధాన రోడ్ వరకు అడ్డ గా ఉన్న చెత్త ను కంప చేట్లను తోలగించి కాలువ శుభ్రం చేసి మురికి నీరు సాపిగా వేళ్లే విదంగా చేయించిన 5వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గంధం బాలు, ఈరపోగు ఆంజనేయులు, గోర్ల గోవిందమ్మ. బోడ్డుపల్లి కోండన్న, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెడ్‌గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంస్థ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ( ఏఐపిసి ) హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి శుక్రవారం నియామక పత్రాన్ని ఆదిత్య రెడ్డికి అందజేశారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ప్రస్తుతం ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు ఆదిత్య రెడ్డి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ నేషనల్ హెడ్ గా నియమితులు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ ఆదిత్య రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కృషి చేయాలని జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏఐపిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ను సమీకరిస్తానని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి, ఎఐసిసి లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి, అధినాయకురాలు సోనియా గాంధీకి , ఎంపీ ప్రియాంక గాంధీకి, ఏఐపిసి చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి కి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## పట్టణ ఓబీసీ మోర్చా కమిటీ ఎంపిక

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ సమక్షంలో పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు నల్లబోతుల రవికుమార్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ ఓబీసీ మోర్చా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా దాసర్ల రవి, గన్నోజు శ్రీకాంత్, జాగిని పవన్, కపిలవాయి హర్ష , ప్రధాన కార్యదర్శులుగా రౌయ్యల రవి, కుంచెల చంద్రశేఖర్ , కార్యదర్శులుగా మిడ్జిల్ అనిల్ కుమార్, పుత్తోజు రాఘవేంద్ర చారి, ఉందెకోటి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా నారాయణదాసు, అనిల్ కుమార్, డి సతీష్, నవీన్ కుమార్ ను నియమించినట్లు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నల్లబోతుల రవి తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్క నాయకుడు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీలో 33 వార్డులలో భారతీయ జనతా పార్టీ కాషాయ జండా ఎగిరే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఆరు గ్యారెంటీల మాటున అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడపగడపకు తిరిగి తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేసి బిజెపికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కార్యక్షేత్రంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# లిఫ్టు మరమ్మత్తుల కోసం వచ్చి..

- దాని కింద నలిగిపోయాడు..
- 3 గంటలపాటు మృత్యువుతో పోరాటం



**టీ మీడియా,ఫిబ్రవరి 21, వరంగల్ :**

ఓ వ్యక్తి లిఫ్టు మరమ్మత్తుల కోసం వచ్చి వ్యక్తి.. ఆ లిఫ్ట్ కింద చిక్కుకుని మూడు గంటల పాటు మృత్యుతో పోరాటం చేశాడు.. చివరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సాహసోపేతంగా అతన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. మూడు గంటల పాటు మృత్యువుతో పోరాడిన అతడు ఎట్టకేలకు మృత్యుంజయుడయ్యాడు. ఈ ప్రమాదం వరంగల్ నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో జరిగింది. హైదరాబాద్‌కు చెందిన అంజి అనే మెకానిక్ అతనితోపాటు మరొకరు లిఫ్ట్ రిపేర్ కోసం వరంగల్‌కు వచ్చారు. గ్రాండ్ గాయత్రి హోటల్‌లో మరమ్మత్తులు జరుగుతున్న సందర్భంలో లిఫ్ట్ కింద పడడంతో ప్రమాదం చోటు చేసుకుంది. సెల్లార్ భాగంలో అంజి లిఫ్ట్ కింద ఇరుక్కున్నాడు. అర్తనాదాలు, అరుపులు పెడుతున్న అతన్ని హోటల్ సిబ్బంది గమనించారు. లిఫ్ట్ పైకి లేపి ప్రయత్నం చేశారు. కానీ ఓపెన్ కాలేదు. వెంటనే పోలీసులు సమాచారం అందించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు, ఫైర్ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించి అతన్ని బయటకు తీశారు. డ్రిల్లింగ్ మిషన్ తో లిఫ్ట్ పక్కన కట్ చేసి అతన్ని బయటకు తీశారు. మూడు గంటల పాటు లిఫ్ట్ కింద ఇరుక్కున్న అంజి మృత్యుంజయుడు అయ్యాడు. హెవీ వెయిట్ లిఫ్ట్ అతని మీద పడడం వల్ల అతని నడుము విరిగిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో ప్రాణాపాస్థితిలో చికిత్స పొందుతున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా హోటల్ ఆవరణలో లిఫ్ట్ నిర్మాణం చేపట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. సెల్లార్ లో ఉన్న లిఫ్ట్ మూసివేయడంతో అతన్ని బయటకు తీయడం కష్ట తరంగా మారిందని పోలీసులు తెలిపారు.



## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి ఆహ్వాన పత్రిక

**టీ మీడియా, ఫిబ్రవరి21,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమ కరపత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దేవాలయ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు శంకరప్ప, కోశాధికారి వి. ప్రశాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి, పాండురంగం గుప్త, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే

**టీ మీడియా, ఫిబ్రవరి 21, కాప్రా:**

కాప్రా సిపీయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన రెడ్ బుక్ డే కార్యక్రమమును ప్రపంచవ్యాప్తంగా ను అదేవిధంగా భారతదేశంలోనూ కమ్యూనిస్టులు, వామపక్షవాదులు, ప్రగతిశీల వాదులు మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలను ప్రపంచవ్యాప్తంగా శాస్త్రీయ సోషలిస్టు విధానాల ప్రచారంలో భాగంగా సామూహిక పఠనం ద్వార కార్యక్రమాన్నిజరుపుతున్నారు .అందులో భాగంగానే ఈరోజుసిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో కమలా నగర్ ఆఫీస్ నందు "రెడ్ బుక్కు డే" సామూహిక పటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ప్రపంచంలో 1917 లో రష్యాలో కార్మిక వర్గ విప్లవం జయప్రదం అయిన నాటినుండి సోషలిస్టు సొవియట్ యూనియన్ లోను తరువాత మెక్సికో, జపాన్, చైనా, తూర్పు యూరప్ దేశాలు పశ్చిమ ఐరోపా దేశాల లోనూ భారతదేశంలో కూడా రెడ్ బుక్కు డే కార్యక్రమం విస్తృతంగా జరుపుతున్నారు . వామపక్ష సాహిత్యాన్ని ప్రచురించటం ప్రజల్లోకి ఆ పుస్తకాలని అమ్మటం, గ్రంథాలయాల ద్వారా వివిధ వేదికల ద్వారా అధ్యయనాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ రెడ్ బుక్ డే సందర్భంగా "సాంస్కృతిక రంగంలో పార్టీ కర్తవ్యాలు " అన్న బుక్కును సామూహికంగా అందరూ ఈరోజు చదవడం జరిగిందని . ఈ కార్యక్రమంలో సి పిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే. చంద్రశేఖర్ ,జి శ్రీనివాసులు, ఏ. అశోక్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ నాయకులు నగర మాజీ కార్యదర్శి పి ఎస్ ఎన్ మూర్తి నాయకులు జి. యాదగిరిరావు , సిహెచ్ ప్రసాద్ ,పి .గణేష్ ,బివి సత్యనారాయణ ,కేవీ చారి,జెన్ని, దేవీ రెడ్డి ,పిబి చారి, శ్రీమన్నారాయణ జయరాజు,ఎం శ్రీనివాస్ , ఉన్ని కృష్ణ ,శోభ ,శివ నారాయణ, గిరీష్ ,సోమయ్య చారి ప్రభకర్ ,గౌషియా,సఫియా,తదితరులు పాల్గొన్నారు .

# స్కూల్ బ్యాగులు అందజేత

**టీ మీడియా,ఫిబ్రవరి 21,గోదావరిఖని :**



గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,10 డివిజన్ రాంనగర్ లో నివాసం ఉంటున్న తిరుపతి కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు. ఆ పిల్లలు చదువుకునే పుస్తకాలు తీసుకెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో,కృష్ణ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్ ను సంప్రదించగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్ సహకారంతో ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను చిన్నారి సహస్ర చేతుల మీదుగా శుక్రవారం అందించడం జరిగింది. అనంతరం సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. గోదావరిఖని రాంనగర్ ప్రాంతానికి చెందిన తిరుపతి కృష్ణ కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తమ పిల్లలు చదువుకునే పుస్తకాలను తీసుకువెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో తమ సంస్థకు తెలపడం జరిగిందని తెలిపారు. తమ సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ సహకారంతో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముందు ముందు ఆ కుటుంబానికి అండగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉల్లంగుల రమేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**టీ మీడియా, ఫిబ్రవరి 21, వనపర్తి బ్యూరో :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల వనపర్తి జిల్లాలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త అధ్యక్షతన, కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వెంకటేష్ సభ్యుడు రవీందర్, వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు రవి , చెలిమి కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల హై స్కూల్ తెలుగు పండితుడు బూరోజు గిరిరాజాచారిని శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చెలిమి సంస్థ అధ్యక్షుడు సిద్ధి రవి మాట్లాడుతూ బి. గిరిరాజచారి వనపర్తి జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ బడిలో మహనీయుల గురించి ప్రార్థనలో ఉపన్యసిస్తూ అటు సమాజాన్ని ఇటు విద్యార్థులను చైతన్య పరుస్తున్నందుకు సన్మానించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంజీవయ్య , రుద్రమదేవి , పిడి శ్రీనివాసులు , గోపాల్ పాల్గొన్నారు.





## హత్రాస్ ఘటనలో భోలే బాబాకు క్లీన్ చిట్..

**టీ మీడియా, ఫిబ్రవరి 21, లక్నో:**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హాథ్రస్ తొక్కిసలాట ఘటనలో గతేడాది 121 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీనిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల జ్యుడిషియల్ కమిషన్ యూపీ ప్రభుత్వానికి పూర్తి నివేదికను సమర్పించింది. కాగా ఈ ఘటనతో భోలే బాబాకు సంబంధం లేదని తెలుపుతూ.. కమిషన్ ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు పలు వార్తా సంస్థలు వస్తున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావడం వల్ల తొక్కిసలాటలో ఊపిరాడని కారణంగానే వారు మరణించారని నివేదికల్లో తెలిపినట్లు సమాచారం. ఈ నివేదిక ప్రకారం సత్సంగ్ కార్యక్రమ నిర్వాహకులు, పోలీసులు సరైన ఏర్పాట్లు చేయనందువల్ల, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని జ్యుడిషియల్ కమిషన్ వెల్లడించింది.

# రేషన్ బియ్యంతో బీర్ల తయారీ

- పౌరసరఫరాల తనిఖీల్లో

**టి మీడియా, ఫిబ్రవరి21, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం(పీడీఎస్) ఎక్కువ శాతం బీర్ల తయారీ (బెవరేజస్) కంపెనీలకు తరలుతోంది. నేరుగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుంటే తనిఖీల్లో చిక్కుతామనే భయంతో బియ్యాన్ని నూకగా మార్చి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లోని బీర్ల తయారీ కంపెనీలకు టన్నుల కొద్దీ సరఫరా చేస్తున్నారు. దొడ్డు బియ్యంలో గంజి శాతం అధికంగా ఉండడం వల్ల మిగతా పదార్థాలతో కలిసి త్వరగా పులుస్తుంది. తక్కువ ధరకు వస్తుండడం వల్ల బెవరేజస్ కంపెనీలు వీటి కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నాయి. తాజాగా పౌరసరఫరాల శాఖ నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలు వెలుగుచూశాయి. మహబూబాబాద్ జిల్లాలో కొంతమంది డీలర్ల వద్ద గుర్తించిన నిత్యావసర సరకులివి. బియ్యం వద్దనుకున్న రేషన్? కార్డుదారులకు కిలోకు 10 రూపాయల చొప్పున లెక్కకట్టి ఆమేరకు నిత్యావసర సరకులను డీలర్లే ఇస్తున్నట్లు వెల్లడైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, గూడూరు కేసముద్రం, చెన్నరావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ప్రాంతాల్లోని పలు మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని రాత్రిపూట నూకగా మారుస్తున్నారు. ఆయా ఘటనలకు సంబంధించి గతేడాది ఉమ్మడి జిల్లాలో 225 కేసులు నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ పీడీఎస్(రేషన్?) బియ్యం అక్రమ రవాణా కేసులు ఏటా 150 వరకు నమోదవుతున్నాయి. బోధన్ డివిజన్‌లోని మూడు మిల్లులు, నిజామాబాద్ డివిజన్‌లో రెండు, ఆర్మూర్ డివిజన్‌లోని ఓ మిల్లులో బియ్యాన్ని నూకలుగా మారుస్తున్నారు. ఈ దందాలో దళారులుగా ఉన్నవారిలో అత్యధికులు రౌడీషీటర్లేనని ఓ పోలీసు అధికారి వివరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనూ పలు మిల్లుల్లో ఈ దందా నడుస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నం గ్రామ శివారులోని రైస్ మిల్లులో నూకలుగా మరాడించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం ఇవి. ఇటీవల మిల్లులో సోదాలు నిర్వహించి 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకున్నారు.





### లబ్ధిదారుల నుంచి కిలో రూ.10లకు కొనుక్కుని :

ఈ వ్యవహారంలో పలువురు రేషన్ డీలర్లు కూడా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. రేషన్?లో ఇచ్చే దొడ్డు బియ్యం అవసరం లేదనుకుంటే, కిలోకు రూ.10 చొప్పున చెల్లించి దళారులు తీసుకుంటున్నారు. ఆ బియ్యాన్ని మిల్లర్లకు కిలోకు రూ.15-18 చొప్పున విక్రయిస్తున్నారు. మిల్లర్లు వాటిని నూకలుగా మార్చి బెవరేజస్ కంపెనీలకు డిమాండ్‌ను బట్టి రూ.25 నుంచి రూ.35 చొప్పున అమ్ముతున్నారు. కొన్నిచోట్ల చౌకధరల దుకాణాల(రేషన్? దుకాణాల) వద్ద కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారనే సమాచారం అందగానే, ఈ దందాలోని వారు అక్కడికి వెళ్లి కిలో రూ.10కి చొప్పున కొనుగోలు చేసి మిల్లర్లకు విక్రయిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, గూడూరు కేసముద్రం, చెన్నరావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ప్రాంతాల్లోని పలు మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని రాత్రిపూట నూకగా మారుస్తున్నారు. ఆయా ఘటనలకు సంబంధించి గతేడాది ఉమ్మడి జిల్లాలో 225 కేసులు నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ పీడీఎస్(రేషన్?) బియ్యం అక్రమ రవాణా కేసులు ఏటా 150 వరకు నమోదవుతున్నాయి. బోధన్ డివిజన్‌లోని మూడు మిల్లులు, నిజామాబాద్ డివిజన్‌లో రెండు, ఆర్మూర్ డివిజన్‌లోని ఓ మిల్లులో బియ్యాన్ని నూకలుగా మారుస్తున్నారు. ఈ దందాలో దళారులుగా ఉన్నవారిలో అత్యధికులు రౌడీషీటర్లేనని ఓ పోలీసు అధికారి వివరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనూ పలు మిల్లుల్లో ఈ దందా నడుస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నం గ్రామ శివారులోని రైస్ మిల్లులో నూకలుగా మరాడించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం ఇవి. ఇటీవల మిల్లులో సోదాలు నిర్వహించి 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకున్నారు.




## ఫిర్యాదుదారు చనిపోతే విచారణ ఎలా చేస్తాం

ఫిర్యాదు చేసిన వ్యక్తే మృతి చెందినప్పుడు ఇక విచారణ ఎలా? నిర్వహిస్తారని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించిన తీర్పులున్నాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడంతో హైకోర్టు తదుపరి విచారణను 24వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టులో పంజాగుట్ట పోలీసుల పిటిషన్ : మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తుపై స్టే ఎత్తివేయాలని పంజాగుట్ట పోలీసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థిరాస్తి వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీష్‌రావు, రాధాకిషన్‌రావులపై గతంలో కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ చేశారన్న చక్రధర్ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు ఎఫ్?ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ కొట్టేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్ రావు వేర్వేరు పిటిషన్లు వేశారు. హరీశ్‌రావు, రాధాకిషన్ రావులను అరెస్ట్ చేయొద్దని ఇప్పటికే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో గతంలో పంజాగుట్ట పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. హైకోర్టులో విచారణ ఉండగానే అరెస్టు చేస్తున్నారని హరీశ్ రావు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారు. దర్యాప్తుపై స్టే ఎత్తేయాలన్న పోలీసుల పిటిషన్‌పై విచారణను హైకోర్టు 27వ తేదీకి వాయిదా వేసింది.

**కేసులను కొట్టేయండి : కేటీఆర్**

బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులపై విచారణను కొట్టివేయాలని కోరుతూ బీఆర్?ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల నుంచి సీఎం రేవంత్ రెడ్డి రూ. 25 వందల కోట్లు వసూలు చేసి దిల్లీకి పంపారని కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్ రావు ఫిర్యాదుతో బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణను కొట్టివేయాలని కేటీఆర్, ముఠాగోపాల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణను హైకోర్టు మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది.



## కేంద్రం, రాష్ట్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి

వెల్లడించారు. మెడికల్ కాలేజీలకు అవసరమైన అన్ని వసతులు భవిష్యత్‌లోనూ మెరుగ్గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం మానవత్వంతో నడుచుకోవాల్సిన వృత్తి వైద్య వృత్తి అని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని అన్నారు. నారాయణపేట ఆస్పత్రికి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెడితే సముచితం అని భావిస్తున్నానని తెలిపారు. అనంతరం నారాయణపేట బహిరంగ సభలో పాల్గొననున్నారు. మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీ నిర్మించుకోవడం ఆనందంగా ఉంది. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. గత ప్రభుత్వ వైఖరి వల్ల 8 వైద్య కళాశాలల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 వైద్య కళాశాలలు రద్దు కాకుండా కృషి చేశాం. అవసరమైన వసతులు కల్పించి మెడికల్ కాలేజీలను నిలబెట్టుకున్నాం అన్నారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా సీఎం వికారాబాద్? జిల్లాలోని పోలేపల్లి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు, అధికారులు రేవంత్?రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎం రేవంత్? రెడ్డి వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో నారాయణపేట జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వెళ్లారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేసిన మడిపెల్లి మల్లేష్

**టీ మీడియా,ఫిబ్రవరి 21,గోదావరిఖని :**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందిన సుద్దాల గోపాల్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను శుక్రవారం రోజున ఇందిరమ్మ కాలనీ బాధిత ఇంటి దగ్గరికి వెళ్లి చెక్ ను అందజేసినట్లు మల్లేష్ తెలిపారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో రాజన్న పాలన సాగుతుందని ముఖ్యంగా మా రెండవ డివిజన్ లో 20 ఏళ్లగా ఎలాంటి అభివృద్ధికి నోచుకొని మా డివిజన్ లో అద్భుతంగా సిసి రోడ్లు,విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు,మిషన్ భగీరథ మంచి నీళ్ళు ఇంక అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని రామగుండం కు ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గెలవడం మా రెండోవ డివిజన్ ప్రజల అదృష్టమని మడిపెల్లి మల్లేష్ కొనియడారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పార్టీలకు అతీతంగా తన మన భేద లేకుండా అందర్నీ తన కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారని,రామగుండం ప్రజలు అంటే ఎమ్మెల్యే కు పంచప్రాణాలని ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులుగా భావిస్తారన్నదానికి ఇది నిదర్శనం ఇదేనని మృతి చెందిన సుద్దాల గోపాల్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులుగా ఉండే వారని,ఎమ్మెల్యే ఎలాంటి పక్షపాతం చూపియకుండా,స్వర్గీయ సుద్దాల గోపాల్ సతీమణి సౌజన్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయాలని ఎమ్మెల్యే నాకు చూసించారని ఎమ్మెల్యే యొక్క దాతృత్వ గుణానికి మా రెండో డివిజన్ ప్రజలందరి తరఫున,సుద్దాల గోపాల్ కుటుంబం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు.




## రోడ్లను బాగు చేయడం దేవుడి వల్లకాదు

- ట్రాఫిక్ కష్టాలపై డీకే శివకుమార్

**టీ మీడియా, ఫిబ్రవరి 21, బెంగళూరు :**
బెంగళూరులో ట్రాఫిక్ కష్టాలు, రోడ్ల దుస్థితిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిటీ రోడ్లను బాగు చేయడం దేవుడి వల్ల కూడా కాదని చెప్పారు. నగరంలో జనసాంద్రత విపరీతంగా పెరిగిపోయిందని, వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగిందని అన్నారు. ప్రస్తుతం బెంగళూరు జనాభా 1.4 కోట్లు దాటిందని, సిటీలో రిజిస్టర్ అయిన వాహనాల సంఖ్య 1.1 కోట్లు అని వెల్లడించారు. నిత్యం బిజీగా రాకపోకలు సాగించే వాహనాల కారణంగా రోడ్లపై తరచూ గుంతలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించడం కష్టంగా మారిందని, వీటిని దేవుడు కూడా బాగుచేయలేడని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తాను టన్నెల్ రోడ్ల నిర్మాణం గురించి చెబుతున్నానని గుర్తు చేశారు. ట్రాఫిక్ కష్టాలకు టన్నెల్ రోడ్లే పరిష్కారమని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు వీటి నిర్మాణం దిశగా కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. వివిధ సాంకేతిక కారణాల వల్ల టెండర్లు పిలవడం కూడా సాధ్యం కాలేదన్నారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలకు తోడు ఆర్థిక సమస్యలు వేధిస్తున్నాయని వివరించారు. దీంతో కొత్త రోడ్ల నిర్మాణాన్ని తాత్కాలికంగా పక్కనపెట్టి ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని నిర్ణయించామన్నారు. రోడ్ల డిజైన్, నిర్వహణలో మార్పులు చేయడం ద్వారా సిటీ వాసుల కష్టాలకు చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు డీకే శివకుమార్ వివరించారు.





## తల్లిని ఇంట్లో లాక్ చేసి కుంభమేళాకు వెళ్లిన కొడుకు

**టీ మీడియా,ఫిబ్రవరి 21, రాంచీ:**
ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఓ వ్యక్తి వృద్ధురాలైన తన తల్లిని ఇంట్లో బంధించి, ఇంటికి తాళం వేసి.. భార్య, పిల్లలతో కలిసి కుంభమేళాకు వెళ్లాడు. మూడు రోజుల తర్వాత ఆమె ఆకలికి తట్టుకోలేక ప్రాణాలు నిలుపుకునేందుకు ప్లాస్టిక్ తినేందుకు కూడా ప్రయత్నించింది. చివరకు ఆకలి తట్టుకోలేక వృద్ధురాలు కేకలు వేయడంతో స్థానికులు గమనించి, ఇంటి తాళం పగలగొట్టి ఆమెకు ఆహారం అందించారు. ఈ షాకింగ్ సంఘటన జార?ండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో జరిగింది. అసలేం జరిగిందంటే..జార?ండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో నివాసం ఉంటున్న అఖిలేష్ ప్రజాపతి అనే వ్యక్తి తల్లి సంజు దేవి (65) ఇంట్లోనే ఉంచి ఫిబ్రవరి 17న తాళం వేశాడు. అనంతరం తన భార్య, పిల్లలతో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లాడు. ఆ తర్వాత మూడు రోజుల పాటు కుమారుడు ఇంట్లో ఉంచిన అన్నం, నీళ్లతో సరిపెట్టుకుంది. ఆ తర్వాత తినేందుకు ఏమీ లేకపోవడంతో ఆకలి తట్టుకోలేకపోయింది. చివరకు ప్లాస్టిక్ తినేందుకు కూడా ఆమె ప్రయత్నించింది. ఆకలికి తట్టుకోలేక కేకలు వేయడంతో.. ఆమె అరుపులు విన్న స్థానికులు ఆమె కుమార్తె చాందినీ దేవికి సమాచారం అందించారు. చాందినీ దేవి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను రక్షించి, భోజనం పెట్టి, అనంతరం వెంటనే వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. రామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ వృద్ధురాలి కొడుకు అఖిలేష్ ప్రజాపతిని ఫోన్‌లో సంప్రదించగా.. తన చర్యలను సమర్థించుకున్నాడు. సోమవారం ఉదయం 11 గంటలకు తాము వెళ్లేముందు తల్లికి ఆహారం, బియ్యం, ఇతర నిత్యావసరాలు అందించిన తర్వాతే ఇంటి నుంచి బయల్దేరామని చెప్పాడు. తన తల్లి కుంభమేళాకు వెళ్లమని చెప్పిందని, ఆమె అనారోగ్యంతో ఉందని, అందుకే తమతోపాటు ఆమెను తీసుకెళ్లలేదని అతను చెప్పాడు. బాధితురాలు సంజు దేవి కుమార్తె చాందిని దేవి మాట్లాడుతూ.. సోదరుడు కుంభమేళాకు బయలుదేరే ముందు ఆమెను ఇంట్లో బంధించే బదులు తనకి అప్పగించి వెళ్లి ఉంటే, తాను జాగ్రత్తగా తల్లిని చూసుకుంటానుకదాని అన్నారు. దీనిపై అధికారికంగా ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ తెలిపారు. మరోవైపు రామ్‌గఢ్ పోలీసు సూపరింటెండెంట్ (%ఎూ%) అజయ్ కుమార్ ఈ చర్యను ఖండించారు. ఇది పూర్తిగా అమానవీయమైనదన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## టీటీడీ బోర్డు ,ఎంప్లాయిస్ వివాదం..

- క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ డిమాండ్

**టీ మీడియా, ఫిబ్రవరి 21, తిరుపతి:**
టీటీడీలో ఇప్పుడు మరో కొత్త వివాదం తెర మీదకు వచ్చింది. టీటీడీ పాలకమండలికి ఉద్యోగ సంఘాలకు మధ్య గ్యాప్ ఏర్పడింది. కొన్ని రోజులుగా ఈ వ్యవహారం అంతర్గతంగా నడుస్తున్నా ఇప్పుడు ఒక్కసారిగా బ్లాస్ట్ అయింది. రెండు రోజుల క్రితం కర్ణాటకకు చెందిన నరేష్ కుమార్ అనే టీటీడీ పాలక మండలి సభ్యుడు ఆలయ మహా ద్వారం ముందు ఉన్న గేటు తీయకపోవడం ఇగోకు కారణమైంది. గేటు వద్ద ఉన్న బాలాజీ అనే ఉద్యోగి గేటు తీసేందుకు అంగీకరించకపోవడంతో చిర్రెత్తిన బోర్డు సభ్యుడు అగ్రహంతో ఊగిపోయాడు. గేటు తాళం తీయని బాలాజీ అనే ఉద్యోగిని దూషించడం చర్చకు మారింది. పాలకమండలి సభ్యుడిగా సరైన గౌరవం తనకు దక్కలేదన్న అక్కసుతో నరేష్ కుమార్ దుర్భాషలాడడంపై టీటీడీ ఉద్యోగ సంఘాలు తప్పు పడుతున్నాయి. గతంలో వరాహస్వామి ఆలయం వద్ద కూడా ఇదే తరహాలో ఉద్యోగి తప్పు చేయకపోయినా సస్పెండ్ చేశారంటున్న ఉద్యోగ సంఘం నేతలు ఉద్యోగి పట్ల దురుసుగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడిపై చర్యలకు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం అవుతున్న ఉద్యోగ సంఘం నేతలు శ్రీవారి ఆలయ మహాద్వారం వద్ద ఉద్యోగిపై దాడి ఘటనపై టీటీడీ పరిపాలన భవనంలో ఉద్యోగ సంఘాల నేతలు సమావేశమై కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మహాద్వారం వెలుపలకు వచ్చే మార్గం క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని ఈ మేరకు బోర్డు కూడా పెట్టారన్నారు. అయితే టీటీడీ ఉద్యోగి బాలాజీపై దురుసుగా ప్రవర్తించిన పాలక మండలి సభ్యుడు నరేష్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఉదయం 9.30 నుంచి 10.30 వరకు టీటీడీ పరిపాలన భవనం ఎదుట నిరసనకు సిద్ధమయ్యారు. గత 3 నెలలుగా టీటీడీ ఉద్యోగులపై వేధింపులు ఎక్కువయ్యాయని, ఈ మధ్యనే పాలక మండలి సభ్యురాలు పనబాక లక్ష్మి కూడా సూరి అనే ఉద్యోగిని బదిలీ చేయించారన్నారు. పడి కావలి వద్ద ఉద్యోగిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇలాంటి సభ్యుల సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఉద్యోగ సంఘం నేతలు.. ఉద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అంటున్నారు. ఇటీవల ఉద్యోగులపై అకారణంగా బదిలీవేటు వేసారని వారిని తిరిగి పునరుద్ధరించాలని టీటీడీ ఉద్యోగ సంఘం నేత వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ను కలుస్తామన్న టీటీడీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు.. చర్యలు తీసుకోకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బాలాజీ తోపాటు టీటీడీ ఉద్యోగులందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. బోర్డు సభ్యుడికి మహా ద్వారం ప్రవేశం లేదన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు నరేష్ కు కేటాయించిన కారు, గెస్ట్ హౌస్, వెనక్కి తీసుకోవాలని టీటీడీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు.



## మోగుతున్న డేంజర్ బెల్స్.

- శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై హెచ్చరికలు

**టీ మీడియా, ఫిబ్రవరి 21, శ్రీశైలం:**
ప్రాజెక్టు భద్రతపై మరోసారి హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఏ క్షణమైనా డ్యాంకు ప్రమాదం జరగవచ్చని తెలంగాణ ఇంజనీర్-ఇన్-చీఫ్, తెలంగాణ డ్యామ్స్ సేఫ్టీ కమిటీ చైర్మన్ హోదాలో అనిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. తక్షణం చర్యలు చేపట్టకపోతే ప్రమాదమే అని హెచ్చరించారు. 1960లో శ్రీశైలం దగ్గర కృష్ణా నదిపై రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభమై 1981లో పూర్తయ్యాయి. అప్పటినుంచి ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలకు శ్రీశైలం ప్రాజెక్టు అందిస్తున్న ప్రయోజనాలు అన్ని ఇన్ని కావు. సాగునీరు తాగు నీటితో పాటు విద్యుత్ వెలుగులు అందిస్తున్న ప్రాజెక్టు శ్రీశైలం. ప్రస్తుతం 885 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టంతో, 215 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యంతో శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలతో పాటు చెన్నై మహా నగరానికి తాగునీటిని అందిస్తోంది. ఇంత పెద్ద ప్రాజెక్టుకు గేట్ల దిగువన భారీ గొయ్యి ఏర్పడింది. దీనిని ఇరిగేషన్ భాషలో ప్లంజ్ పూల్ అంటారు. 45 మీటర్ల లోతు 270 మీటర్ల వెడల్పు 400 అడుగుల పొడవున ఈ భారీ గొయ్యి విస్తరించింది. 1996లో భారీ వరదల కారణంగా ఈ గొయ్యి ఏర్పడింది. 2009లో రికార్డు స్థాయిలో వచ్చిన వరదలతో గొయ్యి పూర్తిస్థాయిలో విస్తరించింది. 25 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో రిజర్వాయర్ ఓవర్ ఫ్లో అవ్వడం అప్పట్లో సంచలనం అయింది. అయితే ప్రాజెక్ట్ డిజైన్‌కు మించి వరద రావడంతో నిపుణులు ఆందోళన చెందారు. అనుకున్నట్లుగానే గొయ్యి భారీ స్థాయిలో విస్తరించింది. పునాదుల వరకు విస్తరిస్తే డ్యాం కొట్టుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సీడబ్ల్యూసీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ నివేదికలు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఊసనోగ్రఫీ నివేదిక ఆధారంగా తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ అనిల్ కుమార్ తాజాగా తీవ్రమైన హెచ్చరికలు చేశారు. గొయ్యి పెద్దదిగా విస్తరించిందని ఏ క్షణమైనా డ్యామ్ కొట్టుకుపోయే ప్రమాదం ఉందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన హెచ్చరించారు. తక్షణమే గొయ్యిని కాంక్రీట్ తో పూడ్చివేయాలని సూచించారు. అనిల్ కుమార్ హెచ్చరికలతో పాటు గతంలో అనేక హెచ్చరికల కారణంగా తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందంటున్నారు నిపుణులు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు స్వయంగా పరిశీలించి చూసి వెళ్లారు. దీంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి డ్యామ్ భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

